


అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 258 ఆదివారం 04 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## వెనిజులాపై అమెరికా దాడి

- డ్రగ్స్ పేరుతో చమురు కోసం దాడి
- కారకస్ సహా పలు ప్రాంతాల్లో బాంబుల మోత
- దేశంలో అత్యవసర పరిస్థితి
- అమెరికా కస్టడీలో మదురో దంపతులు
- తమ నేత ఆచూకీ చెప్పాలన్న వెనిజులా
- అమెరికాది క్రిమినల్ చర్య అంటూ ఖండన
- ట్రంప్ దూకుడును ఖండించిన దేశాలు

2లో.



## 14 మంది మావోయిస్టుల మృతి

**దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత**

**ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు**



**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. మిగతా 2లో...

## డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఈగల్ బృందం**

**ఆది కుమారుడు సుధీర్‌రెడ్డిపై కేసు నమోదు**



**హైదరాబాద్,జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డితో పాటు మరొకరు డ్రగ్స్ తీసుకుంటుండగా హైదరాబాద్ 'ఈగల్' బృందం అధికారులు శనివారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నానక్‌రాంగూడలోని గేటెడ్ కమ్యూనిటీలో కొంతమంది డ్రగ్స్ సేవిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో ఈగల్ బృందం అధికారులు రంగంలో దిగారు. నార్సింగ్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గేటెడ్ కమ్యూనిటీలోనిమిగతా 2లో...

## కొండగట్టు అభివృద్ధికి సహకారం

**అంజన్న దయతోనే పునర్జన్మ**

**-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**-కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-వసతిగదులు, దీక్షావిరమణ మండపానికి భూమిపూజ**



**కొండగట్టు జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**


ఆంజన్న ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పవన్ కల్యాణ్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు ఘన స్వాగతం పలికారు.మిగతా 2లో...

## కొత్త ఏడాది పెట్టుబడుల కు కొత్త జోష్

**కొత్త ఏడాదికి శుభవార్తతో శ్రీకారం**

**ఇదే స్ఫూర్తితో మరిన్ని పెట్టుబడుల సాధనకు కృషి**

**ఏపీ టాప్‌లో నిలవడంపై సీఎం చంద్రబాబు**



అమరావతి,**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
పెట్టుబడుల సాధనలో దేశంలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందన్న వార్త రాష్ట్ర ప్రజలందరికీ గర్వించదగినదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ నంబర్‌వన్ స్థానంలో ఉందంటూ బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఫోర్బ్స్ ఇండియా తాజాగా ప్రచురించిన కథనంపై స్పందించారు. కొత్త ఏడాదిని ఉత్తేజకరమైన శుభవార్తతో ప్రారంభిస్తున్నామని, పాలకుల విజన్, సంస్కరణల ప్రభావాన్ని ఇది ప్రతిఫలిస్తోందని ఎక్స్‌లో పోస్టు చేశారు.మిగతా 2లో...

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**

**ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క**



హైదరాబాద్,**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు మిగతా 2లో...

## అసెంబ్లీలో కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి

**సభలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్లపై స్పీకర్‌కు లేఖ రాసిన సంగతిని ఉత్తమ్ మరిచారా బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**ఆటో డ్రైవర్ల అరెస్టులు దుర్మార్గం : కేటీఆర్**



**హైదరాబాద్, జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
కాంగ్రెస్ పార్టీ శాసనసభ వేదికగా రాజకీయ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని బీఆర్ఎస్‌ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంప్రదాయాలు, విలువలంటూ నీతులు చెప్పిన కాంగ్రెస్ నాయకులు,

## గంజాయి రహిత రాష్ట్రమే లక్ష్యం



**డ్రగ్స్ నిర్మూలనకు ఇచ్ఛాపురం నాంది పలకాలి : హోం మంత్రి అనిత**

**వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి అడ్డాగా మార్చింది: కేంద్ర మంత్రి రామ్మోహన్**

**ముగిసిన 'అభ్యుదయం సైకిల్‌యాత్ర'**

**53 రోజుల్లో 1,300 కి.మీ. సాగిన యాత్ర**

ఇచ్ఛాపురం,**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
: "గంజాయి రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం. దీనిలో భాగంగానే గతేడాది నవంబరు 13న ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావు పేట నుంచి ఇచ్ఛాపురం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అభ్యుదయం సైకిల్ యాత్ర'కు శ్రీకారం చుట్టాం." అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇచ్ఛాపురంలోని సురంగిరాజా మైదానంలో శనివారం 'అభ్యుదయం సైకిల్ యాత్ర' ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనకు ఇచ్ఛాపురం నాంది పలకాలన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ..మిగతా 2లో...

## 'కాళేశ్వరం'పై ఉన్న శ్రద్ధ పాలమూరుపై లేదు

**కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పీపీటీ**



**హైదరాబాద్జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
బీఆర్ఎస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన శ్రద్ధ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై పెట్టలేదని రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కేవలం 30శాతం నిధులను మాత్రమే ఖర్చుపెట్టి అన్యాయం చేశారని నిరసన తెలిపారు. శాసనసభలో స్పీకర్ జి ప్రసాద్‌కుమార్ అనుమతి మేరకు శనివారం కృష్ణా,

## దోషి కేసీఆరే

- ప్రాజెక్టులకు మరణశాసనం రాసింది ఆయనే
- వాటిని ఏపీకి తనఖాపెట్టిన ఘనుడాయన
- ప్రాణమున్నంత వరకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తా
- మా చిత్తశుద్ధిని శంకిస్తే తోలుతీస్తామన్న వారి నాలుకలు కోస్తా
- బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపిస్తాం
- 'నీళ్లు-నిజాలు'పై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు ప్రతిపాదన
- ఉభయసభలు సోమవారానికి వాయిదా



హైదరాబాద్**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమేమిగతా 2లో...

# కొండగట్టు అభివృద్ధికి సహకారం అందిస్తా






**(మొదటి పేజీ తరువాయి)**
పవన్ పర్యటన సందర్భంగా పోలీసులు కొండగట్టు, నాచుపల్లి ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభివాదం..సన్మానాలతో పవన్ పర్యటన–తరలివచ్చిన అభిమానులుజగిత్యాల, జనవరి3 (ఆంధ్రజ్యోతి): సెంటిమెంటు.. పూజలు.. అభివాదాలు.. సన్మానాలతో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ శనివారం జిల్లా పర్యటన కొనసాగింది. హైదరాబాద్ నుంచి చాపర్ ద్వారా కొడిమ్యాల మండలం జేఎన్‌టీయూ వద్ద గల హెలీప్యాడ్‌కు పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా కొండగట్టు దేవస్థానానికి వచ్చారు. దారిపొడవుగా నిలిచి ఉన్న అభిమానులు, కార్యకర్తలకు పవన్ అభివాదం చేస్తూ వెళ్లారు. దేవస్థానానికి వచ్చిన పవన్ కల్యాణ్‌ను ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో పలు పూజలను నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం పవన్‌కల్యాణ్‌ను అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కొండగట్టుపైకి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, భక్తులనుద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. అనంతరం కొండగట్టు శివారులోని బృందావన్ ఫ్యామిలీ రిసార్ట్స్‌కు వెళ్లారు. దారి మధ్యలో జేఎన్‌టీయూ వద్ద కొద్దిసేపు ఆగి అభిమానులకు, జనసేన కార్యకర్తలకు అభివాదం చేశారు. బృందావన్ ఫ్యామిలీ రిసార్ట్స్‌లో అభిమానులు, కార్యకర్తలతో ఫొటోలు దిగారు. కొద్దిసేపు మీడియాతో ముచ్చటించారు. రిసార్ట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలుపొందిన 148 మంది సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను అభినందించారు. జన సేన కార్యకర్తలతో కొద్దిసేపు భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలు, ఇతర అంశాలపై జనసేన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా జేఎన్‌టీయూ వద్ద హెలీప్యాడ్ ప్రాంతానికి వెళ్లి చాపర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు. జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. జైజై జనసేన అంటూ అభిమానులు నినాదాలు చేశారు.

# వెనిజులాపై అమెరికా దాడి

కారకస్ : మొత్తానికి అందరూ ఊహిస్తున్నదే జరిగింది. చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి. అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయి. వారిద్దరూ తమ అధీనంలోనే వున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన ట్రంప్, అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బలగాల సహకారంతో పని పూర్తి చేశామన్నారు. మదురోపై క్రిమినల్ అభియోగాల విచారణ వుంటుందని చెప్పారు. వెనిజులాలోని పలు రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగినట్లు వార్తలందాయి. శనివారం తెల్లవారు జాము నుంచి చాలా వేగంగా ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి.వెనిజులా గగనతలాన్ని ఉపయోగించవద్దంటూ దాడులకు ముందుగానే అమెరికా విమానయాన సంస్థలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, నివాస సముదాయాలే లక్ష్యంగా దాడులు జరిగాయని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ తెలిపారు. ప్రభుత్వ టీవీతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆమె, తమ అధ్యక్షుడు ఆయన భార్య జీవించి వున్నారా లేదా చెప్పాలని, ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అమెరికా ఆర్మీలో అత్యున్నత మిషన్ యూనిట్ అయిన ఎలైట్ డెల్టా ఫోర్స్ సభ్యులు మదురో దంపతులను కస్టడీలోకి తీసుకున్నట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా అమెరికా మిలటరీ చర్యను పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్త మవుతున్నాయి. తొలుత శనివారం తెల్లవారు జామున రాజధాని నగరంలో ఏడు చోట్ల పేలుళ్ళు సంభవించాయి.నగరంలో పలు చోట్ల దట్టమైన పొగ కమ్ముకున్న, ప్రజలు వీధుల్లో పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కారకస్ గగనతలంలో పలు అమెరికా చినూక్ మిలటరీ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న వీడియోతో సహా ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు బయటకు వచ్చాయి. బాంబు దాడుల కారణంగా కారకస్‌లోని మిలటరీ బేస్‌తో సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న విమానాల శబ్దాలు కూడా వినిపించాయని అధికారులు తెలిపారు. నెలల తరబడి తమపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నాలు సాగించిన ట్రంప్ చివరకు పౌర, సైనిక స్థావరాలపై దాడులకు తెగించారని మదురో ప్రభుత్వం విమర్శించింది.దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించింది. పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్టు తెలిపింది. పదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసినట్టు తెలిపింది. 'మన గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించాయి. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు మన ప్రజల ఆవాసాలపై విరుచుకుపడుతున్నాయి." అని వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ సోషల్ మీడియాలో వీడియో ప్రకటన చేశారు. దక్షిణ కారకస్‌లోని అతి పెద్ద మిలటరీ సముదాయంపై, మిరాండా, అరగ్వా, లా గుయిరా, రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగాయని లోపెజ్ తెలిపారు. ఈ దాడులతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలను అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

# దోషి కేసీఆరే



**(మొదటి పేజీ తరువాయి)**
..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాం%ొ%' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. 'దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయను%ొ%' అని సీఎం భావోద్వేగంతో చెప్పారు. ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 'నీళ్లు–నిజాలు' అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలో%ొ%కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ%ొ% అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎం%ొ% ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్‌ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.

శాసనసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

**రూ.55 వేల కోట్ల కోసమే**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జూరాల వద్ద ప్రారంభించాల్సిన దాన్ని, శ్రీశైలం వరకు పొడిగించటం వెనుక పెద్ద కతే ఉందని సీఎం ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లతో కలిసి రూ.55 వేల కోట్లను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇలాంటి స్కెచ్‌ను వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన దుర్మార్గం వల్ల ఆ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకూ నీరివ్వలేదని విమర్శించారు. 'పాలమూరు–రంగారెడ్డి' అనేది కేవలం తాగునీటి కోసం ఉద్దేశించి తప్ప సాగునీటి ప్రాజెక్టు కాదంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి సుప్రీంకోర్టు దాకా గగ్గోలు పెట్టింది బీఆర్‌ఎస్ నేతలు, ఆనాటి సీఎం కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. వారు చేసిన ఈ నిర్వాకం వల్ల ఎన్జీటీ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎత్తున పెనాల్టీలు విధించిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌కు సాగునీటిని ఇవ్వాలి, అక్కడకు పరిశ్రమలు రప్పించాలనే ఉద్దేశమే కేసీఆర్‌కు లేదని దుయ్యబట్టారు. అందువల్లే పాలమూరు–రంగారెడ్డిని పక్కనబెట్టారని విమర్శించారు.

# అసెంబ్లీలో కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి

**(మొదటి పేజీ తరువాయి)**
అధికారం రాగానే వాటిని తుంగలోతొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం ఆయన ఓ పోస్టు చేశారు. అసెంబ్లీలో ఆడియో, విజువల్ ప్రజంటేషన్ నిర్వహణ భారత పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధమని, అందుకే సభకు హాజరుకాబోమని 2016లో ఉత్తమ్‌కుమార్ రెడ్డి నాటి స్పీకర్‌కు లేఖ రాసిన విషయాన్ని హరీశ్ గుర్తు చేశారు. ఆ లేఖలో ప్రస్తుత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే పద్మావతి కూడా సంతకాలు చేశారని వెల్లడించారు. నాడు స్పీకర్‌కు లేఖ రాసిన ఉత్తమ్ నేడు మంత్రి హోదాలో అసెంబ్లీలో ప్రజంటేషన్‌కు సిద్ధమవ్వడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. నాడు ఉత్తమ్ రాసిన లేఖ ఫొటోను కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. రేవంత్‌రెడ్డి పాలనలో సభా సంప్రదాయాలు, మర్యాదలకు భంగం కలిగిస్తున్నారని, రాజ్యాంగానికే తూట్లు పొడుస్తూ.. అదే తాము తీసుకొస్తున్న మార్పుగా భావిస్తున్నారని హరీశ్ ఆరోపించారు. కాగా, ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటోడ్రైవర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆటోడ్రైవర్ల జేఏసీ నేతలు, వేలాది మంది ఆటో డ్రైవర్ల అరెస్టులను బీఆర్‌ఎస్ పార్టీ ఖండిస్తోందని శనివారం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరోజు ముందే అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఆగాలంటే వారికి ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన ఆటో డ్రైవర్లను భేషరతుగా విడుదల చేయాలని కోరారు.

# డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు

**(మొదటి పేజీ తరువాయి)**
ఓ ఇంట్లోకి ప్రవేశించిన పోలీసు బృందానికి సుధీర్ రెడ్డితో పాటు మరో వ్యక్తి డ్రగ్స్ తీసుకుంటూ కనిపించడంతో మత్తు పదార్థాలతోపాటు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం.. పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి టెస్టులు చేయగా ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. దీంతో వీరిని డీ అడిక్షన్ కేంద్రానికి తరలించారు. సుధీర్‌రెడ్డి గతంలో రెండు సార్లు మత్తు పదార్థాలు తీసుకుంటూ పోలీసులకు పట్టుబడిన నేపథ్యంలో అతనిపై ఈగల్ బృందాలు నిఘాను కొనసాగించాయి. తాజాగా మూడోసారి పట్టుబడటంతో డీ అడిక్షన్ సెంటర్‌కు పంపించామని పోలీసులు తెలిపారు. మరోవైపు, సుధీర్‌కు డ్రగ్స్ సరఫరా చేసిన వారెవరు?, తరచు ఇంటికే ఎలా అందుతున్నాయి?.. అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు ఈగల్ అధికారులు చెప్పారు.

# కొత్త ఏడాది పెట్టుబడుల కు కొత్త జోష్

**(మొదటి పేజీ తరువాయి)**
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎస్క్రో ఖాతాల ప్రకటన, తక్కువ సమయంలో అనుమతులు, ప్రోత్సాహకాలను అందించడం వంటివన్నీ పెట్టుబడుల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాయని పేర్కొన్నారు. తమ వ్యాపారాభివృద్ధికి ఏపీని గమ్యస్థానంగా ఎంచుకున్న పెట్టుబడిదారులకు, వారు ఏపీపై ఉంచిన నమ్మకానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ మైలురాయి ఒక ముగింపుగా భావించడం లేదని, నిరంతరం కొనసాగే పురోగతికి ఓ పునాదిగా భావిస్తున్నానని అన్నారు. ఈ స్ఫూర్తితో రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులను రాబట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# గంజాయి రహిత రాష్ట్రమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**
గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి కేపిటల్‌గా మార్చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తోందని అన్నారు.'అభ్యుదయం' సాగిందిలా..పోలీస్ శాఖ నిర్వహించిన అభ్యుదయం సైకిల్‌యాత్ర నాలుగు జిల్లాల పరిధిలో 53 రోజులపాటు నిర్విరామంగా 1,300 కిలోమీటర్ల మేర సాగింది. గతేడాది నవంబరు 21న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన యాత్ర.. శనివారం ఇచ్ఛాపురంలో ముగిసింది. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టీతోపాటు ఐదు జిల్లాల ఎస్పీల పర్యవేక్షణలో యాత్ర సాగింది. శ్రీకాకుళం జిల్లాలో గత ఏడాది డిసెంబరు 15న ఈ సైకిల్ యాత్ర ప్రవేశించింది. దారి పొడవునా గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల రవాణా, వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై కళారూపాలతో అవగాహన కల్పించారు.

# 14 మంది మావోయిస్టుల మృతి

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే–47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి.జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# 'కాళేశ్వరం'పై ఉన్న శ్రద్ధ పాలమూరుపై లేదు

**(మొదటి పేజీ తరువాయి)**
గోదావరి జలాలపై మంత్రి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు బీఆర్‌ఎస్ సర్కారు 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని గుర్తు చేశారు.
'కాళేశ్వరంపై రూ. 90 వేల కోట్లు ఖర్చు చేశారనీ, పాలమూరుపై కేవలం రూ.27 వేల కోట్లు మాత్రమే వెచ్చించినట్టు తెలిపారు. కాళేశ్వరం నుంచి రోజుకు మూడు టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచి, పాలమూరులో మాత్రం 1.5 టీఎంసీకి తగ్గించారనీ అన్నారు. ప్రాణహిత–చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారనీ, జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేదని తెలిపారు. రూ. 7469.26 కోట్లు ఖర్చు చేస్తే కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పూర్తయ్యేవని మంత్రి ఉత్తమ్ అన్నారు.

**అక్రమంగా ఏపీకి తరలింపు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి అక్రమంగా నీటిని తరలిస్తుంటే గత బీఆర్‌ఎస్ సర్కారు చూస్తూ కూర్చున్నదని మంత్రి విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలను అంగీకరించి కేసీఆర్ సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని గుర్తు చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం తెలంగాణకు అధిక వాటా రావాల్సి ఉందనీ, మేంవచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించామని వివరించారు. ఒక్క టీఎంసీనే కాదు.. నీటిచుక్కనూ కూడా వదులుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

**బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు తెలంగాణకు కీలకం**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు త్వరలో వెలువడనుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తు చేశారు. తాను స్వయంగా ట్రిబ్యునల్ వాదనలకు హాజరవుతున్నాననీ, కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 72 శాతం వరకు నీటి కేటాయింపులు వస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తెలంగా ణకు అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. మొత్తం 814 టీఎంసీల కృష్ణా నీళ్లను తెలంగాణ, ఏపీకి న్యాయంగా కేటాయించాలని కోరారు.

**బీఆర్‌ఎస్ సమాధానం చెప్పాలి: మంత్రి శ్రీధర్‌బాబు**

నదీజలాల విషయంలో తెలంగాణ హక్కులు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించేందుకు సభలో లఘు చర్చ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇలాంటి కీలక అంశంపై చర్చ జరిగే సమయంలో బీఆర్‌ఎస్ సభకు గైర్హాజరవడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. నదీ జలాల అంశంపై ప్రజలకు బీఆర్‌ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సైతం పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**(మొదటి పేజీ తరువాయి)**
కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై సమీక్ష

## టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చలు

**హనుమకొండ బ్యూరో/జనవరి 3 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన అంశాలపై మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విద్యా & సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ) మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ గణపతి రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కన్సల్టెన్సీ ప్రతినిధులతో కలిసి పాఠశాల నిర్మాణ డిజైన్, మౌలిక వసతులు, పనుల పురోగతి, పూర్తి చేసే గడువు తదితర అంశాలపై ఎమ్మెల్యే గారికి అధికారులు



వివరించారు. ఈ నెల 10వ తేదీన పాఠశాల నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు నిర్ణయించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఏడాదిన్నర కాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో అత్యాధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు తదితర అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టి, అన్ని సాంకేతిక ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతి రెడ్డి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు,

# పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములం : సర్పంచ్ మాచర్ల జ్యోతి





**ధర్మసాగర్ / జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యాసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మప్రకాశ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములమై, పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థి మాచర్ల ఏలియా మాట్లాడుతూ, తాను చదువుకున్న రోజుల్ని, గురువుల సేవలను స్మరించుకుంటూ, గ్రామ యువతతో పాటు పెద్దలను కలుపుకుని పాఠశాలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఆరవ వార్డు మెంబర్ చిలుక ప్రతిభ, మరో వార్డు మెంబర్ ఉల్లెద్దుల సభ్యులు మాట్లాడుతూ, తమ పిల్లలను ఇదే పాఠశాలలో చేర్పించి మంచి విద్యా ప్రగతి సాధిస్తున్నారని, పాఠశాల తల్లుల కమిటీ సభ్యులుగా పిల్లల శ్రేయస్సుకు నిరంతర సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించిన సర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు కలిసి వసతుల పెంపుకు అవసరమైన ప్రాథమిక ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే వారసులైన ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువత పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రామకృష్ణ, బాలుర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు వరంగల్ ఎంపీ పరామర్శ

## ధర్మసాగర్‌లో కాంగ్రెస్ కుటుంబాల్లో విషాదం

**హనుమకొండ బ్యూరో, ధర్మసాగర్ /జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటే శ్రీనివాస్ తల్లి వెంకమ్మ మృతి పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. మరణవార్త తెలుసుకున్న వెంటనే ఆమె గంటే శ్రీనివాస్ నివాసానికి చేరుకుని వెంకమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యం చెప్పుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక విన్నూ తండ్రి, డీలర్ చిలుక దయాకర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన



నివాసానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేరుకున్నారు. చిలుక దయాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆమె, కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ దుఃఖ సమయంలో



అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

# సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయం

### - ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్

**నర్సంపేట/జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక అవమానాలను, అడ్డంకులను ఎదుర్కొని మహిళా విద్యకు పునాది వేసిన ధీరవనిత సావిత్రీబాయి పూలే, ఆమె వేసిన పునాది వల్లే ఈరోజు దేశంలో కోట్లాది మంది మహిళలు చదువుకోగలుగుతున్నారు. ఆమె కృషి ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారు అని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకోవడంతో పాటు స్ఫూర్తి పొంది ముందుకు సాగాలని ముఖ్యంగా విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధనకు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి కష్టపడాలని కోరుకున్నారు. మహిళా సాధికారిత విభాగం అధ్యక్షురాలు ఎస్. రజిత మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 1831, జనవరి 3న మహారాష్ట్రలోని నైగావ్ అనే గ్రామంలో జన్మించారని తొమ్మిదేళ్ల వయసులోనే జ్యోతిరావు పూలేతో ఆమెకు వివాహం జరిగింది. అప్పట్లో మహిళలకు చదువుకునే అవకాశం ఉండేది కాదు. కానీ ఆమె భర్త ప్రోత్సాహంతో చదువుకుని, ఉపాధ్యాయురాలిగా పూణేలోని భిడే వాడలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడం నేరంగా పరిగణించి



ఆమె పాఠశాలకు వెళ్తున్నప్పుడు కొందరు వ్యక్తులు ఆమెపై రాళ్లు, పేడ విసిరేవారు. అయినా సరే చలించకుండా, తన వెంట మరో చీరను తీసుకెళ్తూ, పాఠశాలకు వెళ్ళాక మార్చుకుని బాలికలకు పాఠాలు నేర్పించేవారు. ఆమె స్ఫూర్తితోటే ఉపాధ్యాయ వృత్తి ఎంచుకున్నానని ఆమె పట్టుదల, ధైర్యం నేటి తరం మహిళా ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు గొప్ప స్ఫూర్తి అని తెలియచేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రీబాయి కేవలం విద్యకే పరిమితం కాకుండా, సమాజంలోని మూఢనమ్మకాలకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆమె పోరాడారు. అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు. వితంతువుల సంక్షేమం కోసం 'బాలహత్యా ప్రతిబంధక గృహ'ను స్థాపించారు. ప్లేగు వ్యాధి సోకిన వారికి సేవ చేస్తూ ఆమె ప్రాణాలను వదిలారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి పునాది సావిత్రీబాయి పూలే వేసిన అడుగులే అని ఒక పురుషుడు చదువుకుంటే ఒక వ్యక్తి మాత్రమే చదువుకున్నట్లు, కానీ ఒక మహిళ చదువుకుంటే ఒక



కుటుంబం మొత్తం చదువుకున్నట్లు అనే మాటను సావిత్రీబాయి నిజం చేశారని, సావిత్రీబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ, బాలికా విద్యను ప్రోత్సహించడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అంటూ ముగించారు. కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ తరఫున మహిళా ఉపాధ్యాయులందరిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు చిరునామాగా తాటికాయల ప్రభుత్వ పాఠశాల

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ధర్మసాగర్ జనవరి 3( జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ 3వ వార్డు సభ్యుడు పట్ల రమేష్, 8వ వార్డు సభ్యురాలు బొల్లెపాక అనిత సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళా విద్యకు ఆద్యపురుషురాలైన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా కొనసాగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ మాట్లాడుతూ, మహిళా విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో విద్య ద్వారా సమానత్వం, మార్పు సాధ్యమని నిరూపించిన మహనీయురాలు ఆమె అని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వార్డు సభ్యులు పట్ల రమేష్, బొల్లెపాక అనిత సంపత్ మాట్లాడుతూ, మహిళల విద్యే సమాజ పురోగతికి మూలాధారమని తెలిపారు. సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ కుమార్, వసుందర, శ్రీనివాస్, రాజు, ఇందిరాణి, కల్యాణ్, పీఎస్ హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, హేమలతతో పాటు గ్రామ యువకులు బొల్లెపాక రమేష్, ప్రవీణ్, నవీన్, నల్ల సుకుమార్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాన్ని అమలు చేయమని అడుగుతే అక్రమ అరెస్టులా?

### బి ఆర్ టి యు .జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు




**నర్సంపేట/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఆటో డ్రైవర్ కి నెలకు జీవన భృతి కింద ఇస్తామన్న ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శాంతియుతంగా వెళ్తున్న కార్మికులను నవతెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు పెండం వెంకటేశ్వర్లు, గణేష్, నరసయ్య లను అరెస్టు చేయడం సరికాదని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్ గ్రేసియ చెల్లించాలని మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటోడ్రైవర్లకి జీవన భృతి కింద నెలకు 20వేల రూపాయలు ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్లకి రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి తద్వారా అర్హులైన కార్మికులకి సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని కోరారు. ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక కుటుంబ జీవనం గడపడానికి ఫైనాన్స్ లో ఆటోలు తీసుకొని నడుపుతున్న కార్మికులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని అన్నారు.


# టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా ని మర్యాదపూర్వకం గా కలిసిన దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ పగడాల రమాదేవి.



**సత్తుపల్లి/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో మువ్వా గారి క్యాంపు ఆఫీస్ ( వాటర్ ప్లాంట్ ) నందు దమ్మపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి వచ్చి మర్యాదపూర్వకం గా టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు కలిసిన దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ పగడాల రమాదేవి , వైస్ ప్రెసిడెంట్ అంగోతు శ్రీనివాస రావు . ఈ సందర్భం గా టీ జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేసి గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా , జారే ఆదినారాయణ అభిమానులు పాల్గొన్నారు.

# పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన జక్కంపూడి






**తల్లాడ/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో హైస్కూల్ నందు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి సందర్భంగా జక్కంపూడి కిషోర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బిల్లుపాడు సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, హై స్కూల్ టీచర్లు, సెక్రెటరీ సాయికుమార్,రామకృష్ణ, లక్ష్మయ్య,జక్కంపూడి రమేష్, స్కూల్ సిబ్బంది వార్డ్ నెంబర్లు కృష్ణయ్య,పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి



**రాయపర్తి/జనవరి 3(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు క్రమ శిక్షణ తో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ను శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్రభిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. అనంతరం సర్పంచ్ ను ప్రిన్సిపల్ సరిత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

**-దళిత రత్న అయిత మల్లేష్..**



**రాయపర్తి/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శనీయం అని దళిత రత్న అవార్డు గ్రహీత అయిత మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబూ జగ్జీవన్ రామ్ మాహత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఉపసర్పంచ్ మచ్చ రమేష్, అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ గాడి పెల్లి యాకన్న తో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేపట్టిన విద్యా ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య, స్వాతంత్ర్యం, సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని, ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతికి కృషి చేయాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర ఎల్లయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు దర్గయ్య నాయక్, వార్డ్ మెంబర్స్ ఎండి ఫెరోజ్, గారే విష్ణు, ఎండి హుస్సేన్, ఇల్లందుల చందు , చల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిపురంలో ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు.

**-వ్యవసాయ అధికారి కే. రాజు.**

**బయ్యారం/జనవరి 3(జర్నలిస్ట్ వార్త):**





మండలం, వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో కొత్త ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం సోమవారం నుండి అమలులోకి వస్తుందన్నారు. బయ్యారం సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఉన్న గంధంపల్లి, ఉప్పలపాడు, కంబలపల్లి కేంద్రాలకు అదనంగా ఏర్పాటు చేసిన 4వ అదనపు ఎరువుల విక్రయ కేంద్రం అని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. ఈ కొత్త విక్రయ కేంద్రం ద్వారా ఇసుకమేధి, మిర్యాలపెంట, వెంకటాపురం మరియు నారాయణపురం అనే నాలుగు మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామ పంచాయతీల రైతులకు ఎరువుల అవసరాలు తీరనున్నాయి. ఈ గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 6,342 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, దాదాపు 1,746 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలపెంట, వెంకటాపురం, ఇసుకమేధి గ్రామ పంచాయతీల సర్పంచులు, రైతులు, పాక్స్ బయ్యారం సీఈఓ, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు. కొత్త ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడంపై రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, దీనివల్ల తమ సమయం, శ్రమ మరియు రవాణా ఖర్చులు ఆదా అవుతాయని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ద

## గొర్రెలు,మేకలు వ్యాధుల బారిన పడకుండా నట్టల మందు వేయించాలి



**రాయపర్తి/జనవరి 3(జర్నలిస్ట్ వార్త):** గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా నట్టల నివారణ మందును వేయించాలని సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని యాదవ కాలనీలో ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారిని డాక్టర్ వీరగోని శృతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సహేంద్ర భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందును రైతులు ఉపయోగించుకొని జీవాలు అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బందెల బాలరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ దయానంద్ జన్మదిన వేడుకలు.



**తల్లాడ/జనవరి3(జర్నలిస్ట్ వార్త);** తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం మద్దిరామయ్య, అయినాల నరసింహారావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, షేక్ జానీ పాషా యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందుల రాజనారయణ.

**మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత**



**స్టేషన్ ఘన్ పూర్/ జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇటీవల సింగపురం భాస్కర్ అనారో గ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలు సుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమా రుడు యువనాయకుడు ఇల్లందుల రాజనారయ ణ శనివారం మృతుడు సింగపురం భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంత రం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింత తిరుపతి,మాతంగి అశోక్, సింగపురం సందీప్,సింగపురం రాజయ్య, సింగ పురం వెంకటయ్య, మాతంగి కుమార్, మారపాక శేఖర్, చింత అంజి, కోడెదేటి రాజ్ కుమార్ ,గట్టు చిరంజీవి, సింగపురం ఎల్లయ్య, సింగపురం రవి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ చంటిబాబుని ఘనంగా సన్మానించిన పాస్టర్ ఇజ్రాయిల్



**తల్లాడ/జనవరి3(జర్నలిస్ట్ వార్త):**





తల్లాడ మండలంలోని క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో పాస్టర్ కె.ఇజ్రాయిల్ అధ్యక్షతన రెవరెండ్. పాస్టర్ చంటి బాబు ను ఘనంగా శాలువాతో సత్కరించి, పూలమాలవేసి, హార్షధ్వనుల మధ్య సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్టి బాబు పాల్గొని ఈ నూతన సంవత్సరంలో సంఘాలను ప్రేమపూర్వకంగా అభివృద్ధి చేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని స్నేహపూర్వకంగా, ప్రేమపూర్వకంగా దేవుని యందు ఉండేలా క్షమ గుణం ఉండేలా సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో దైవజనులు దైవ సహాయం, రావూరి కృష్ణయ్య తెలపట్ల కృష్ణయ్య,సులోమాను, గుంటి బాబురావు, నారపోగు ప్రసాద్ బాబు, దైవ జనుల్ని సన్మానించారు.

## ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచులు**





**భీమదేవరపల్లి/జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనవరి మాసం నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని ముత్తారం మహిళ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్ మొదటి, రెండు మూడు, ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. విజేతలలో ఐదుగురు మహిళలను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ నెల 6న మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్, మాట్ల హరి కుమార్, వార్డు మెంబర్లు మ్యాక నరేష్, కొర్ర తిరుపతి, కడారి ప్రభాస్, దొండ మౌనిక, రేణికుంట్ల సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వివో అధ్యక్షురాలు మాడుగుల నిర్మల, వివోఏ మ్యాక సోని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయ తప్పిన గుండెకు కళ్లెం

**గుండె దడ, నొప్పితో ఇద్దరికి తీవ్ర ఇబ్బంది**

**చికిత్స చేసి స్వస్థత చేకూర్చిన నిమ్స్ వైద్యులు**

నిమ్స్,**జనవరి3, (జర్నలిస్ట్ వార్త):**



అరుదైన గుండె జబ్బుతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు నిమ్స్ వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. హృదయ స్పందనలో మార్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి ఆ బాధల నుంచి విముక్తి కల్పించారు. శనివారం నిమ్స్ ఆస్పత్రిలో ఈ కేసుల వివరాలను నిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ సాయి సతీశ్ వెల్లడించారు. ఉప్పల్ చిలుకానగర్‌కు చెందిన నిరీష(31)కు ఏడాదిగా తరచూ గుండె నొప్పితో పాటు అధికంగా దడ వచ్చేది. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా ఎవరూ వ్యాధిని గుర్తించలేకపోయారు. నాగారానికి చెందిన ముదాసిర్(21)దీ ఇదే తరహా సమస్య. వీరిద్దరి గుండె 40 నుంచి 50 శాతం అధికంగా కొట్టుకోవడంతో గుండె నొప్పి, దడ, తలతిరగడం జరిగేవి. నిమ్స్ కార్డియాలజీ బృందం నిర్వహించిన పరీక్షల్లో గుండె లోపల విద్యుత్ ప్రసరణలో హెచ్చు తగ్గుల వల్ల ఈ సమస్య వచ్చినట్టు వైద్యులు గుర్తించారు. ఇలా ఎక్కువ రోజులు కొనసాగితే గుండె కండరం బలహీనపడి ఎడమ జఠరిక(ఎల్‌వి) పనితీరు తగ్గిపోతుంది. అత్యాధునిక 3డీ ఎలక్ట్రో-అనాటామికల్ మ్యాపింగ్, రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్(ఆర్ఎవీఫఏ) ద్వారా డాక్టర్లు చికిత్స నిర్వహించారు. ఇద్దరికి స్వస్థత చేకూర్చారు. చికిత్స నిర్వహించిన వారిలో డాక్టర్ హేమంత్, డాక్టర్ సునీత, డాక్టర్ సాయి రామ్ ఉన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి.





**బయ్యారం/జనవరి 3(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జగ్గుతండ గ్రామంలో సంత రోడ్డులో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సభ నాయకులు గౌని భాస్కర్,ప్రముఖ కవి కొమరె సాకి,వార్డు సభ్యులు ఇసం పావని,బానోత్ స్వాతి, మక్కల దుర్గారావు, తమ్మిశెట్టి రాందాస్, తునికిపాటి నాగేంద్ర చారి, బండారి నాగబాబు, యెలగోటి సునీల్,తునికి పాటి అనుష, పొన్నం మహేష్,బానోత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాటికాయల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**-మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన వార్డు మెంబర్లు**

**ధర్మసాగర్/జనవరి 3(జర్నలిస్ట్ వార్త):**
తాటికాయల గ్రామంలోని ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ 3వ, 8వ వార్డు సభ్యులు పట్ల రమేష్, బొల్లెపాక అనిత సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులతో కేకు కట్ చేయించి వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీ మాట్లాడుతూ, మహిళా విద్యకు సావిత్రి భాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.





సమాజంలో విద్య ద్వారా మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆమె చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. వార్డు సభ్యులు పట్ల రమేష్, బొల్లెపాక అనిత సంపత్ మాట్లాడుతూ, మహిళల విద్యాభివృద్ధికి సావిత్రి భాయి పూలే చూపిన దారి ప్రతి ఒక్కరూ అనుసరించాలని తెలిపారు. విద్యే సమాజ పురోగతికి మూలాధారమని, విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ కుమార్, వసుందర, శ్రీనివాస్, రాజు, ఇందిరాణి, కల్యాణ్, పీఎస్ హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి, రాజు, హేమలత,గ్రామ యువకులు బొల్లెపాక రమేష్,ప్రవీణ్,నవీన్,నల్ల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్ర

## - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి






**తల్లాడ/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జిల్లా ప్రచార జాత శనివారం చల్లాడ మండలానికి చేరింది తల్లాడ మండలంలో ఉన్నటువంటి కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల ఈ చరిత్రలో నువ్వు ఎందుకు అలుపెరుగని పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల గుండెల్లో ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో అనేక రాష్ట్రాలలో సాయిధ పోరాటాలను నిర్వహించి దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉంది ఈ రాష్ట్రమెలినా ఏ ఊరు వెళ్ళిన భారత కమ్యూనిస్టు పార్టీ అడుగుజాడలు కనబడుతూనే ఉంటాయని దానిని చెడపటం ఎవరు తరం కాదని ఆయన అన్నారు ఈరోజు మతోన్మాద శక్తులు కమ్యూనిస్టులపై అనేకమైనటువంటి దాడులు నిర్వహించేటువంటి క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైనటువంటి చరిత్ర ఉందని ఈ జెండాని ఖమ్మం జిల్లా ప్రజలు కడుపులో పెట్టుకొని ప్రేమించారని ఖమ్మం జిల్లా అంటే పోరాటాల కిల్లగా పేరు ఉన్నటువంటి ఈ గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాల ముగింపు సభ జరుగుతుందని ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన నుంచి వచ్చి ఒక సభను విజయవంతం చేసి బడుగు బలహీన వర్గాలకు ఇంకా ఆశాజ్యోతి గా ఉన్నటువంటి సిపిఐని మరింత ముందుకు నడపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, దండు ఆదినారాయణ, మద్దోజు శ్రవణ్ కుమార్, నల్లమోతు నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, నియోజకవర్గ మహిళా నాయకురాలు రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు

# భీమదేవరపల్లిలో సావిత్రిబాయి పూలే జయంతి

## నివాళులర్పించిన సర్పంచ్ మాచర్ల కుమారస్వామి





**భీమదేవరపల్లి/జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలిక విద్య కోసం ఎనలేని సేవ చేశారని, అదేవిధంగా వితంతు, మహిళలకి ఉపాధి కల్పన కోసం కృషి చేశారని అన్నారు. ఆ కాలంలోనే పిల్లలకి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికులు పూలే దంపతులు అని ఈ సందర్భంగా వారు సమాజానికి చేసిన సేవని కొనియాడారు. అనంతరం మరో కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కుమార్ ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేసారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వీరేశం, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, అశోక్, శ్యామ్, వెంకటేశ్వర్లు, విజయ , సంధ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందిస్తాం

## వంగర గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్

### ప్రజారోగ్య పరిరక్షణ కోసం బాల వికాస ద్వారా వాటర్ ప్లాంట్ -బాల వికాస ఫెడరేషన్ అధ్యక్షులు చేయడం కేడం లింగమూర్తి





**భీమదేవరపల్లి/జనవరి3, (జర్నలిస్ట్ వార్త):** ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే లక్ష్యంతో బాల వికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ గజ్జల సృజన రమేష్ తెలిపారు. శనివారం సర్పంచ్ సృజన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పీవీ నరసింహారావు విగ్రహం వద్ద ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలవికాస ఫెడరేషన్ అధ్యక్షులు కేడం లింగమూర్తి హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీటి అవసరం ఎంతో ముఖ్యమని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం బాల వికాస సంస్థ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ సహకారంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ వంగర గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని తెలిపారు. బాల వికాస సంస్థ సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కావడం గ్రామానికి ఎంతో మేలు చేస్తుందని, గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవా సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఉల్లాల రమేష్, వార్డ్ సభ్యులు గజ్జల రమేష్ ,రఘునాయకుల మహేష్,, శ్రీరామోజు మొండయ్య మారం సతీష్, తో పాటు స్థానికులు సుహాసిని, ఉల్లాల ఇందిరా, కొండ తిరుపతి, గిద్ద శ్రీనివాస్, వలి, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బాల వికాస వాటర్ ప్రోగ్రామ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి రసూల్ ఫీల్డ్ కోఆర్డినేటర్ కిషన్ లను సంస్థను గ్రామస్తులు అభినందించారు.

# స్త్రీ విద్యకు పునాది సావిత్రిబాయి పూలే

## ముల్కనూరులో సావిత్రిబాయి పూలే 195వ జయంతి



**భీమదేవరపల్లి/జనవరి3 (జర్నలిస్ట్ వార్త):** కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన సామాజిక వేత్త సావిత్రి బాయి పూలే అని వక్తలు కొనియాడారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి ముల్కనూరులోని ప్రజా గ్రంథాలయం ఎదుట సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సావిత్రిబాయి పూలే ఆమె భర్త జ్యోతిరావు పూలే సమష్టిగా పోరాటం చేశారన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు. అక్షరమే ఆయుధంగా అవమానాలను పూలదండలుగా మార్చుకొని, వంటగది దాటి అడుగులు వేయించి అక్షర ధ్యానంతో మహిళ తరతరాలను మార్చిన మహనీయులు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఉప సర్పంచ్ కాసగోని మమత బాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఆదరి రవీందర్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ మండల సురేందర్, సమ్మక్క జాతర ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, మాడుగుల నరేందర్, మాడుగుల శ్రీనివాస్, మాడుగుల గోపి, మాడుగుల తిరుపతి, మాడుగుల యాదగిరి, అంబేద్కర్ సంఘ నాయకులు ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల చంటి, బొల్లంపల్లి సుకుమార్, దొంతరబోయిన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే నాబాధ్యత

## డిఈ బి సారయ్య.డిఈ ఏడిఈ లను కలిసిన బీసీ విద్యుత్ ఉద్యోగులు






**స్టేషన్ ఘన్ పూర్/జనవరి3 (జర్నలిస్ట్ వార్త) :** ఉద్యోగుల సంక్షేమమే తన ధ్యేయమని టిజిఎన్పి డిసీఎల్ డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి సారయ్యఅన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని టిజిఎన్పిడిసీఎల్ డివిజన్ కార్యాలయంలో శని వారం (డిఈ) ఆపరేషన్ ఘనపూర్ బి సారయ్య తో పాటు (ఏడిఈ) ఆపరేషన్ ఘనపూర్ పాల్వా యి రణధీర్ రెడ్డి ని ఘనపూర్ డివిజన్ బీసీ విద్యుత్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఈ సారయ్య మాట్లాడుతూ సంఘాలకు అతీతంగా ప్రతీ ఉద్యోగి మన సౌంస్థ అభివృద్ధికి కృషి చేయాలని,సౌంస్థ ఆర్థికంగా బలంగాఉంటేనే మనం మనకుటుంబాలు బాగుం టాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ఏలోటు రాకుండా చాడాల్సిన బాధ్యత తనదేన న్నారు. ఉద్యోగుల(ఆర్టిజన్ల) సమస్యల గురించి మాట్లాడుతూ సిబ్బంది కొరత కారణంగా ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని,వచ్చే నెలనుండి ఆర్టీజన్లకు పనిలో కొంత వెసలుబాటు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబుతో పాటు మహిళా నాయకురాలు ఎం శ్వేత (ఏఈ/టెక్నికల్), బొల్లు హరిత (సబ్ ఇంజ నీర్), సలహాదారులు శివకుమార్ (ఏఈ/శివుని పల్లి), ఘనపూర్ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎండి. అన్వర్ పాషా,వాసం శ్రీధర్,కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్నీరు సందీప్,ఉపాధ్యక్షుడు సాంబ రాజు,సీనియర్ నాయకులు బి రాజ్ కుమార్, అల్లావుల రాము, ఓ యాదగిరి, వి చంద్రశేఖర్, బైరోజు రమేష్,ఆర్టీజన్ ప్రతినిధి పంజాల రాజు, రజిత,సతీష్,వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,పిట్టల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి3 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో మారబోయిన గట్టయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా ముక్కెర స్వరూప రవి యాదవ్ సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం మృతుడి కుటుం బాన్ని పరామర్శించి వారి కుటుంబానికి సర్పంచ్ 50 కిలోల బియ్యం బ్యాగు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవిందు ఇస్సాకు, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రాజు, మాజీ సర్పంచ్ బూరు నరేందర్, మాజీ ఎంపీటీసీ బెల్లం వెంకటస్వామి, పులిగిల్ల పార్వతి గట్టయ్య, మెర్గు రాజయ్య వార్డ్ మెంబర్ లు మీర్జా అజ్జు, ఉపాధ్య క్షుడు పులిగల కుమార్,మాజీఉపసర్పంచ్ గోవిం దు మల్లేశం, గోవింద్ కొమురయ్య, ముదిరాజ్ నాయకులు మారబోయిన రమేష్, దశరథ, వెంక న్న తదితరులు పాల్గొన్నారు.

# చిరుత మృతి కేసులో ముగ్గురు అటవీ అధికారులపై వేటు



**పెనుబల్లి/జనవరి3(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా పెనుబల్లి, తల్లాడ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కనిగిరి అటవీ ప్రాంతంలో ఏడాది క్రితం చోటుచేసుకున్న చిరుత పులి మృతి ఘటనలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు అటవీ శాఖ అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి విధి నిర్వర్తనలో నిర్లక్ష్యం వహించిన కల్లూరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌ను భద్రాద్రి అటవీ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ భీష్మ నాయక్ సస్పెండ్ చేశారు. అదే విధంగా కల్లూరు లక్ష్మీపురం బీట్‌కు చెందిన ఇద్దరు బీట్ ఆఫీసర్లను జిల్లా అటవీ అధికారులు సిద్ధార్థ విక్రమ్ సింగ్ సస్పెండ్ చేశారు. చిరుత మృతి ఘటనపై పంచనామా నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడం, సంబంధిత సమాచారం సమయానికి ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడం, విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించడమే సస్పెన్షన్‌కు కారణమని అధికారులు తెలిపారు. అటవీ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# ఎన్ హెచ్ ఎ ఐ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఇల్లందుల సుదర్శన్



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి3 (జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామం లో గల ఏడవ వార్డులో నేషనల్ హైవే పక్కకు సైడ్ డ్రానేజ్ నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ ఆదేశాల మేరకు ఇల్లందు ల సుదర్శన్ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు అయి నా లింగయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందుల సుదర్శన్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఏ ఐ రోడ్ విషయంలో 7 వ వార్డు లో ప్రజలకు సైడ్ డ్రేన్ లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎలక్షన్ ప్రచారంలో గ్రాస్తుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ ఇల్లందుల తిరుప తమ్మ ఆదేశాలమేరకు అధికారులం కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఎన్ హెచ్ఏఐ కలిసి పరిస్థితి వివరించగా సానుకూలం గా స్పందించి త్వరలో సంబంధించిన ఏఈ మధు సుదన్ ని పంపించి సమస్యను పరిష్కరించేందు కు కృషి చెస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ల సుదర్శన్ తో పాటు తాళ్ళపేల్లి రాజు తదిత రులు పాల్గొన్నారు.